# అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి

## బీఆర్ఎస్ యువ నాయకుడు పల్లా అనురాగ్‌రెడ్డి



మద్దూరు : లద్నూర్‌లో హమాలీ కార్మికులను ఓటు అభ్యర్థిస్తున్న పల్లా అనురాగ్‌రెడ్డి, నాయకులు

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 11 : తెలంగాణ సమగ్రాభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఆ పార్టీ యువ నాయకుడు పల్లా అనురాగ్‌రెడ్డి ప్రజలను కోరారు. శనివారం మద్దూరు మండలం లద్నూర్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, సీనియర్ నాయకుడు పుట్ట వెంకట్రమణారెడ్డితో కలిసి అనురాగ్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అమలువుతున్న సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని తెలిపారు. సీఎంగా కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధిస్తారని చెప్పారు. జనగామ నియోకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను ఆదరించాలన్నారు. బీఆర్ఎస్ జనగామ అభ్యర్థిగా డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ జీడికంటి సుదర్శన్, ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజీరెడ్డి, ఉపసర్పంచ్ కుమారస్వామి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నంద శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాపాక పుష్పాబుచ్చిరెడ్డి, కొమురవెల్లి ఆలయ కమిటీ మాజీ డైరెక్టర్ కాసర్ల కనకరాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జి పాకాల కిరణ్‌కుమార్, నాయకులు మానేపల్లి ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మితే అధోగతి

చేర్యాల, నవంబర్ 11 : 6 గ్యారంటీలను అమలు చేస్తామని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులను నమ్మితే తెలంగాణ రాష్ట్రం అధోగతి అవుతుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, సర్పంచ్ ఎర్రబెల్లి రామ్మోహన్‌రావు, తివారి దినేశ్ అన్నారు. బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ చేర్యాల మున్సిపాలిటీతో పాటు మండలంలోని 18 గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తున్నది. ఆయా కార్యక్రమాల్లో చిటాల గ్రామ అధ్యక్షుడు కట్కూరి శ్రీరాములు, ముఖ్యనాయకులు పంజాల రాజు, మిట్టపల్లి శ్రీనివాస్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు వంకాల రవి, సిద్ధులు, సంపత్, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



చేర్యాల మండలం వీరన్నపేటలో మేకలను ఎత్తుకొని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతు ఖాయం



చేర్యాలలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, నవంబర్ 11 : ఈనెల 18న చేర్యాలలో నిర్వహించే సీఎం కేసీఆర్ సభతో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలుయాదవ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్‌రావు తెలిపారు. శనివారం సీఎం కేసీఆర్ సభాస్థలిని బీఆర్ఎస్ నాయకులు పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సీఎం కేసీఆర్ సభకు నియోజకవర్గం నుంచి ప్రజలు భారీగా తరలిరావాలని కోరారు. ఇటీవల బీఆర్ఎస్ నాయకులతోపాటు జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై ప్రతిపక్ష నాయకులు వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, వారు పద్ధతి మార్చుకోవాలని సూచించారు. లేదంటే తగిన విధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇప్పటికే జనగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.70 కోట్లు మంజూరు చేయించారని, ఎన్నికల కోడ్ రావడంతో పనులు ప్రారంభించలేదన్నారు. ఘటకేసర్‌లో ఉన్న నీలిమా దవాఖానలో తెల్లరేషన్‌కార్డు కలిగివారికి ఉచితంగా వైద్యం అందించేందుకు పల్లా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతిపక్ష నాయకులు ప్రజలకు ఏం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. వారి వెంట మండల కోఆప్షన్ సభ్యుడు నాజర్, ఏఎంసీ డైరెక్టర్ తాటికొండ సందానందం, బీఆర్ఎస్వీ మండల ఉపాధ్యక్షుడు బోయిని రాజు, యూత్ మండల అధ్యక్షుడు ఆకుల రాజేశ్‌గౌడ్, బబ్బ్లూ, పాల బాలరాజు, పొరండ్ల వెంకటేశ్, నవీన్, బాచీ తదితరులు ఉన్నారు.

# గడపగడపకూ గులాబీ శ్రేణులు

మద్దూరు(ధూళిమిట్ట), నవంబర్ 11 : మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో నాలుగు రోజులుగా కొనసాగుతున్న ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. గులాబీ శ్రేణులు గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. కూటిగల్, రేబర్తి గ్రామాల్లో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, వివిధ గ్రామాల్లో మద్దూరు, ధూళిమిట్ట మండలాల అధ్యక్షుడు సంతోష్‌కుమార్, మంద యాదగిరి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్‌రెడ్డి, చొప్పరి వరలక్ష్మీసాగర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు దీపికావేణుగోపాల్‌రెడ్డి, సవితాచంద్రశేఖర్, లలితాకృష్ణారెడ్డి, బాలమణీబాలకృష్ణ, కనకయ్య, మాజీ ఎంపీపీ యాదయ్య, మాజీ సర్పంచులు రాజమల్లయ్య, భూపతి, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ విజయం ఖాయం..**

చేర్యాల, నవంబర్ 11 : ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమని మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని 4వ వార్డులో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం..**

కొమురవెల్లి, నవంబర్ 11 : బీఆర్ఎస్ నాయకులు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. కొమురవెల్లి మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మద్దూరు : రేబర్తిలో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం



చేర్యాల మున్సిపాలిటీలోని 4వ వార్డులో ప్రచారం



కొమురవెల్లి : రసూలాబాద్‌లో ప్రచారం

# కాంగ్రెస్‌ను నమ్మితే పథకాలు బంద్

- తెలంగాణ అంధకారం అవుతుంది
- కారుకు ఓటేసి సహకరించాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి రాజేశ్వర్‌రెడ్డి
- జనగామ మున్సిపల్ పరిధిలోప్రచారం



జనగామ మున్సిపల్ పరిధిలో పల్లాకు బొట్టుపెడుతున్న మహిళ

జనగామ, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ) : పొరపాటున కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే సంక్షేమ పథకాలన్నీ బంద్ అవుతాయని, కరెంటు కష్టాలు మళ్లీ మొదటికొచ్చి తెలంగాణ అంధకారం అవుతుందని బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం జనగామ మున్సిపల్ పరిధిలోని 1,13,14,16 వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లు మల్లిగారి చంద్రకళ రాజు, పేర్ని స్వరూప ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 పర్యాయాలు అధికారం అప్పగిస్తే స్కీంలు, స్కాంలతో తెలంగాణను దోచుకున్న కాంగ్రెస్‌కు ఓటడిగే హక్కులేదన్నారు. తెలంగాణ వ్యతిరేకంగా ఉన్న ప్రతిపక్షాలను బొందపెట్టి, ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈసందర్భంగా పలు వార్డుల్లో వివిధ పార్టీల నుంచి నాయకులు, యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా, పల్లా గులాబీ కండువాలను కప్పి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతునన్నాయని, తెలంగాణ అభివృద్ధి, సంక్షేమంలో అద్భుతమైన ప్రగతి సాధించిందనన్నారు. బీఆర్ఎస్‌ను నమ్మి పార్టీలో చేరిన వారికి అన్నివిధాలా అండగా ఉంటామని, ఏ కష్ట మొచ్చినా కంటికి రెప్పలా కాపాడుకుంటామని స్పష్టం చేశారు. అందరం కలిసికట్టుగా బీఆర్ఎస్ పటిష్టత కోసం పనిచేస్తూ ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, కౌన్సిలర్లు పాండు, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు చెంచారపు పల్లవి, నాయకులు బండ యాదగిరిరెడ్డి, బిజ్జాల నవీన్, సోమేశ్వర్, మల్లికాంబ, లాజర్, బక్క లక్ష్మణ్, మాజీద్, ధర్మపురి శ్రీనివాస్ పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా | Andhra | Corporation

**సిద్దిపేట మెయిన్ బ్రాంచ్**
**మెదక్ రోడ్డు, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా-502103, తెలంగాణ**

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)
{రూల్ 8(1)}

దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట-2 శాఖ** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ నం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి అరవై రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 36,38,876.00 (ముప్పై ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే)**లను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత: **శ్రీ బచ్చు రాజేష్ & శ్రీమతి బచ్చు శ్రీనిక (అప్లికెంట్ & కో-అప్లికెంట్) మరియు శ్రీ బోయిని సంతోష్ & శ్రీ చిరంజి ఆంజనేయులు (హామీదారులు)** లను కోరుతూ 26-06-2023 తేదీగల డిమాండ్ నోటీసు జారీచేశారు.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాల్ని వినియోగించి దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **15 జూన్,2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరుపు ఏవేని లావాదేవీలు **రూ. 36,38,876.00 (ముప్పై ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల ఎనిమిది వందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ కలిపి సదరు మొత్తం కొరకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** చార్జ్‌కి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు అందుబాటులో గల సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలకు తెలియజేయడమైనది.

**స్థిరాస్తి వివరణ**

1) సిద్దిపేట జిల్లా, సిద్దిపేట, ప్రశాంత్‌నగర్ (జి.పి.) వికేకానంద కాలనీ, వైశ్యా భవన్ రోడ్డు వద్ద గల ఇంటి నం. 1-1-142, ప్లాట్ నం.8, సర్వే నం. 1156లో స్థిరాస్తి యావత్తు. మొత్తం విస్తీర్ణం 88.00 చదరపు గజాలు మరియు **ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం: కుంచం శంకరయ్య ఇల్లు, దక్షిణం: 15 అడుగుల రోడ్డు, తూర్పు: ప్లాట్ నం.9, పడమర: జె. శకుంతల, భర్త శంకరయ్య ఇల్లు.

2) సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మండలం, గ్రెయిన్ మార్కెట్ వద్ద గల 50.33 చదరపు గజాల మొత్తం విస్తీర్ణం, కొత్త ఇంటి నం. 1-1-138/2/1, పాత ఇంటి నం. 1-1-138/2 కలిగిన స్థిరాస్తి యావత్తు మరియు **ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం: 30 అడుగుల రోడ్డు, దక్షిణం: లింగమూర్తి ఇల్లు, తూర్పు: శేఖరం ఇల్లు, పడమర: కె. వెంకటేష్ ఇల్లు.

3) సిద్దిపేట జిల్లా, సిద్దిపేట మండలం, లింగారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ వద్ద గల 337.00 చదరపు గజాల మొత్తం విస్తీర్ణం, ప్లాట్ నంబర్లు 47 & 48, సర్వే నం. 520లో స్థిరాస్తి యావత్తు మరియు ఆస్తి **సరిహద్దులు:** ఉత్తరం: రాజిరెడ్డి ఖాళీ స్థలం, దక్షిణం: ప్లాట్ నం.46, తూర్పు: ప్లాట్ నం.49. పడమర: 21 అడుగుల రోడ్డు.

**తేది: 06-11-2023**

**అధీకృత అధికారి**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**